01ATP28F_01ATP28F.qxd 28-12-2023 PM 11:22 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 29 డిసెంబర్ 2023 పేజీలు : 04


## జగనన్న ఆదేశంతో పెనుకొండ నుంచి పోటీ చేస్తున్నా..

**- సామాజిక న్యాయం ప్రతి కులానికి జరగాలన్నదే సీఎం జగన్ సంకల్పం**
**- బిసిలకు రాజ్యాధికారం జగనన్నతోనే సాధ్యం - మంత్రి ఉషాశ్రీ చరణ్**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను శిరసా వహిస్తూ రానున్న ఎన్నికల్లో పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక న్యాయం ప్రతికులానికి జరగాలన్నదే ముఖ్యమంత్రి ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. అందులో భాగంగానే అనేకమంది అభ్యర్థుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సారి నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటుంటారని, ప్రతి కులానికి ఒక రెప్రజంటేటివ్ చట్టసభల్లో ఉండాలన్నదే సీఎం జగన్ సంకల్పమన్నారు. రాష్ట్రంలో వై నాట్ 175 నినాదాన్ని సాకారంచేయడంలో భాగంగా ప్రజా సంక్షేమ పాలన మరోమారుతీసుకురావడానికై మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్న రాష్ట్రప్రజల ఆకాంక్ష మేరకు సంక్షేమం, అభివృద్ధి అన్ని నియోజకవర్గాల్లో రావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. అందులో భాగంగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి వాల్మీకులకు స్థానం కల్పించబోతున్నారన్నారు. పెనుకొండ ను ంచి తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. 2014, 2019 ఎన్నికల్లో కళ్యానదుర్గం నుంచి పోటీ చేశానని తనను ఆదరించిన ఆ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతతో రుణపడి ఉంటానన్నారు. కళ్యాణదుర్గం ప్రజలు అభివృద్ధికి సహకరించాలన్నారు. అధిష్టానంచెప్పినమాటమేరకు సంతోషంగా కొత్త బాధ్యతలను తీసుకొనబోతున్నామన్నారు. దేవుని దయ సీఎం జగన్ ఆశీస్సులు ప్రజా బలం, చట్టానిన , నేను నమ్మిన సిద్ధాంతంఅన్నారు. ఎక్కడికి వెళ్లినా జగనన్న ఆశీస్సులు ఉంటాయని, ప్రజలంతా మళ్లీ జగన్‌రావాలని ఆశిస్తున్నారన్నారు. తాము నిమిత్త మాత్రులని జగన్‌ని చూసే తమను ప్రజలు ఆదరిస్తారని స్పష్టం చేశారు. బిసిల రాజ్యాధికారం సిఎం జగనన్నతోనే సాధ్యమన్నారు. ఇప్పటికే బిసిలకు అనేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి పాల్పక వర్గాలు ఏర్పాటు చేసి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. వంద శాతం జెండా, అజెండా సీఎం జగన్‌నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. సామాజిక న్యాయాన్ని జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలకు అభ్యర్థులు ఎవరన్నది అధిష్టానం ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తుందన్నారు.

## చంద్రబాబుతో డికె శివకుమార్ మాటామంతి



టిడిపి అదినేత చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న డికె శివకుమార్

**అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్తబ్యూరో**

బెంగుళూరు ఎయిర్‌పోర్టులో కర్ణాటక డిప్యూటీ సీఎం డికె శివకుమార్, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పరస్పరం ఎదురయ్యారు. కుప్పం వెళ్లేందుకు చంద్రబాబు హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్లారు. కాంగ్రెస్ ఆవిర్భావ సభ కోసం నాగ్పూర్ వెళ్లేందుకు శివకుమార్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. రెండు విమానాలు పక్కపక్కనే ఉండడంతో ఇద్దరు నేతలు కరచాలనం చేసుకున్నారు. చంద్రబాబును పక్కకు తీసుకెళ్లి శివకుమార్ కాసేపు ముచ్చటించారు.

## కదిరి అధికార పార్టీలో
# ఆగ్రహజ్వాలలు



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

**- ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనామా..**
**- పార్టీ కండువా వేసుకోని వ్యక్తికి టికెట్ కేటాయిస్తే ఎలా..?**
**- సిట్టింగ్ ఎమ్మెల్యే అభిప్రాయం తీసుకుని అభ్యర్థులను ప్రకటించాలి**
**- వైకాపా అధిష్టానానికి అల్టిమేటం**
**- మంత్రి పెద్దిరెడ్డిపై ధ్వజమెత్తిన ప్రజా ప్రతినిధులు**
**- కష్టపడిన వారిని కాదని ఇతరులకు అవకాశం కల్పిస్తే చూస్తూ ఊరుకోం**
**- మున్సిపాలిటీతోపాటు మండలాల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు**
**- పార్టీ అధిష్టానం పునరాలోచించాలి, పార్టీ శ్రేణులు ఓర్పుతో ఉండాలి**
**- ముఖ్యమంత్రి నిర్ణయాన్ని శిరసా వహిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్ధారెడ్డి**



హాజరైన వైకాపా శ్రేణులు

**కదిరి, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డిని కాదని కొత్తవారికి టికెట్ అధిష్టానం ప్రకటించే అవకాశం ఉన్నందున ఆ పార్టీప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. గురువారం పట్టణంలోని దత్తగార్డెన్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. కనీసం తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా పార్టీ అధిష్టానం కష్టపడని వారికి పార్టీ కండువా వేసుకోని వ్యక్తికి టికెట్ కేటాయించే ఆలోచనలో ఉండటం సబబు కాదన్నారు. నిరంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటూ వస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డిని కాదని ఇతరులకు అవకాశం కల్పిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఆ పార్టీ శ్రేణులు హెచ్చరించారు. వైకాపా అధిష్టానం నిర్ణయం మేరకు కదిరి అధికార పార్టీలో ఆగ్రహ జ్వాలలు మొదలయ్యాయి. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, అధిష్టాన నిర్ణయాన్ని తీవ్రస్థాయిలో తప్పు బడుతున్నారు. మున్సిపాలిటీలో 16 మంది కౌన్సిలర్లు, ఆరు మండలాల ఎంపిపిలు, పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసి, సర్పంచులు నామినేటెడ్ పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేసి పార్టీ అధిష్టానానికి మీ నిర్ణయాన్ని మార్చుకోవాలని అల్టిమేటం చేశారు. ఒకవేళ మైనార్టీ అభ్యర్థిని ప్రకటించాలనుకున్నప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి అభిప్రాయం తీసుకుని పార్టీలో సుదీర్ఘకాలీంగా పని చేస్తున్న మైనార్టీ అభ్యర్థికి అవకాశం కల్పిస్తే గెలిపించుకుంటామని అలా కాకుండా బెంగుళూరులో వ్యాపారాలు చేసుకుంటూ నియోజకవర్గంలో ఎటువంటి సత్సంబంధాలు లేనటువంటి స్వార్థ పూరితమైన వ్యక్తికి టికెట్ కేటాయిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయని వ్యక్తికి టికెట్ కేటాయిస్తే ఎలా అని ప్రశ్నించారు. వర్గ పోరుకు ఆజ్యం పోస్తూ స్వార్థ రాజకీయాలు చేసుకుంటూ పార్టీని భ్రష్టు పట్టించిన అలాంటి వ్యక్తికి టికెట్టు వచ్చే విధంగా చొరవ తీసుకుంటున్న ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ప్రజా ప్రతినిధులు ధ్వజమెత్తారు. కదిరి రాజకీయం పట్ల అవగాహన లేని మంత్రి పెద్దిరెడ్డి స్వలాభం కోసం లేనిపోనివి సృష్టించి అదిష్టానానికి తప్పుడు నివేదికలు అందించి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని అనామకునికి టికెట్టు వచ్చే విధంగా చూస్తూ ఉండటం తగదన్నారు. సమావేశం లో పలువురు మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సిద్దారెడ్డి అందరికీ అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్నాడని, అలాంటి వ్యక్తిని కాదని పార్టీలో కండువా వేసుకోని వ్యక్తికి టికెట్టు కేటాయించాలని చూస్తుండటం దౌర్భాగ్యమన్నారు. ఎ న్నికల ముందు వారి స్వార్థం కోసం రాజకీయాల్లోకి వచ్చారని అలాంటి వారికి పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వకూడదన్నారు. సిద్దారెడ్డి నాయకత్వంలో పని చేస్తామని, కనీసం ఎమ్మెల్యే అభిప్రాయాన్ని తీసుకోకుండా ఒంటెద్దు పోకడలతో వ్యవహరించడం తగదని మంత్రి పెద్దిరెడ్డిని ఉద్దేశించి ఆరోపించారు. సిద్దారెడ్డి ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. ఒకవేళ మైనార్టీలకు అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే సిద్దారెడ్డిని అడిగి నిర్ణయించాలి, అంతేకాని అనామకుడికి టికెట్టు కేటాయిస్తే పరిస్థితులు తారుమారు అయ్యే అవకాశ్ణ ఉందని ఈ విషయం అధిష్టానం గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అభివృద్ధి పతంలో నడిపిన సిట్టింగ్ ఎమ్మెల్యే సిద్దారెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు కొండంత భరోసా కల్పించిన సిద్దారెడ్డిని కాదని వ్యాపారాలు చేసుకునే వ్యక్తికి టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం పూర్తి స్థాయిలో పరిశీలించి మరోసారి ఎమ్మెప్యే సిద్దారెడ్డికి అవకాశం కల్పిస్తే అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**మున్సిపాలిటీలో కౌన్సిలర్ల రాజీనామా :** పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కౌన్సిలర్లు రాజీనామా చేశారు. రూరల్ మండల ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డితోపాటు పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, అదేబాటలో నడిచారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డికే మరో సారి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పార్టీ నిర్ణయం మార్చుకోకుంటే సభ్యత్వంకు కూడా రాజీనామా చేస్తామని అల్టిమేటం చేశారు.

**నల్లచెరువులో ఆందోళనలో వైకాపా శ్రేణులు :** ఎమె మ్మెల్యే సిద్దారెడ్డిని కాదని ఇతరులకు ఎమ్మెల్యే టికెట్టు పార్టీ అధిష్టానం కేటాయించే అవకాశం ఉండటంతో నల్లచెరువు మండలంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలలో ఆందోళన మొదలైంది. పార్టీ అభివృద్ధికి పాటుపడిన సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదనుకుని స్వలాభం కోసం రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తికి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఎంపిపి రమణారెడ్డితోపాటు పలువురు ఎంపిటిసిలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అదే బాటలోమరికొందరు సర్పంచులు నడుస్తున్నారు. గురువారం మండల కేంద్రంలో సచివాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే సిద్దారెడ్డిముందు ఆ పార్టీ శ్రేణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కంట తడిపెట్టారు. అక్కడున్న నాయకులకు ఎమ్మెల్యే సిద్దారెడ్డి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటానని

మిగతా 2 లో...

## ఉమ్మడి అనంతపురం జిల్లా
# వైసీపీ అభ్యర్థులు వీరే..?

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్ద కసరత్తు పూర్తి
- ఎమ్మెల్యేలు డాక్టర్ సిద్దారెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, డాక్టర్ తిప్పేస్వామిలకు టికెట్లు లేనట్టే..?
- పలువురికి టికెట్లు ఇవ్వలేమని తేల్చి చెప్పిన పార్టీ అధిష్టాన వర్గం
- ఎంపి తలారి రంగయ్యకు కళ్యాణదుర్గం అసెంబ్లీ టికెట్ ఖరారు..
- రాయదుర్గంకు మెట్టు గోవిందరెడ్డి, కదిరిలో మక్బుల్‌కి టికెట్ ఖరారు..
- పెనుకొండ టికెట్ నాకేనని ప్రకటించుకున్న మంత్రి ఉషాశ్రీ చరణ్



మెట్టు గోవిందరెడ్డి



మగ్బుల్ అహ్మద్



ఉషాశ్రీ చరణ్



తలారి రంగయ్య

**అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

అన్నా మీ పనితీరు బాగుంది.. అయితే సామాజిక సమీకరణలో భాగంగా అక్కడ ముస్లిం మైనార్టీలకు సీటు ఇవ్వాలనుకున్నాం. ఎన్నికల్లో మీకు సీట్ ఇవ్వలేకపోతున్నాము, మీరు అభివృద్ధిని గెలిపించుకొని రండి పార్టీలో మీకు సముచిత స్థానం ఉంటుంది. ఇది అన్నది మరెవరో కాదు.. వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఓ శాసనసభ్యునితో అన్న మాటలు. బుధవారం రాత్రి తాడేపల్లి సీఎం నివాసంలో శ్రీ సత్యసాయిజిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు సీఎంను కలిశారు. సీఎం కార్యాలయం పిలుపు మేరకు ఆ ముగ్గురు మొదట పార్టీ ముఖ్యులను కలిసిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మరో ఎమ్మెల్యేతో మీ నియోజకవర్గంలో మీపై చాలా సర్వేలు చేయించాను. అన్ని సర్వేల్లో మీ పనితీరు పట్ల వ్యతిరేకంగా వచ్చాయి. అందుకు తప్పనిసరి పరిస్థితుల్లో మీకు రాబోయే ఎన్నికల్లో సీటు ఇవ్వలేకపోతున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ఎంపిక చేసే అభ్యర్థి విజయం కోసం పనిచేయండి అని సీఎం ఆ ఎమ్మెల్యేని ఆదేశించినట్లు సమాచారం. మరో ఎమ్మెల్యేతో మీ నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గం ఎందుకో ఎక్కువగా వ్యతిరేకిస్తోంది. పలు సర్వేల్లో ఇదే విషయం స్పష్టమైంది. అందుకే ఆ సీటు ఇవ్వలేకపోతూన్నం అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్మోహమాటంగా స్పష్టంగా ఆ ఎమ్మెల్యేలకు చెప్పినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా అభ్యర్థుల ఎంపిక కసరత్తు విషయంలో వైసీపీ అధిష్టాన వర్గం నిక్కచిచ్చుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీ సత్యసాయి, అనంతపురం పరిధిలో ఎమ్మెలే య పరిధిలో ఎమ్మెల్యే సీట్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో ఆరు స్థానాల్లో అభ్యర్థులను వైసీపీ మారుస్తోంది. పలు చర్చల ద్వారా వైసీపీ అధిష్టాన

మిగతా 2 లో...

## నరేంద్రమోడీ-చంద్రబాబునాయుడు ఆశీస్సులతో
# ధర్మవరం ఎంఎల్ఎ నేనే



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**- రూ.3,300 కోట్లతో ధర్మవరంను అభివృద్ధి చేశా**
**- కేతిరెడ్డి పాలనలో అభివృద్ధి శూన్యం - స్వీయ అభివృద్ధి ఘనం**
**- ధర్మవరం చెరువుకు నీటిని తెచ్చిన ఘనత నాది**
**- దాన్ని అడ్డుకున్న దుశ్చరిత పరిటాల కుటుంబానిది**
**- గోనుగుంట్ల సూర్యనారాయణ ఫైర్**

**ధర్మవరం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, యువనాయకుడు నారా లోకేష్‌బాబుల ఆశీస్సులతో ఈసారి ధర్మవరం ఎంఎల్ఎగా ఎన్నిక అవుతానని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తెలుగు దేశం, జనసేన, బిజెపిలు అలయన్స్ అవుతాయని, తద్వారా బిజెపి తరఫున ధర్మవరం ఎంఎల్ఎ టిక్కెట్ తనకు కేటాయిస్తారని పరోక్షంగా చెప్పారు. లక్ష మెజారితో గెలుస్తానని ఆయన చెప్పారు. గురువారం ఆయన ధర్మవరంలోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఎంఎల్ఎగా తన పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రూ.3,387 కోట్ల నిధులను సాధించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడ్డానన్నారు. 350 కిలోమీటర్ల మట్టిరోడ్డును తారురోడ్డుగా మార్చామన్నారు. రూ.3 కోట్ల సొంత నిధులను ఖర్చుచేసి కాలువల మరమ్మత్తు చేసి ధర్మవరం చెరువు, గొట్లూరు, రేగాటిపల్లి, అప్పరాచ్చెరువుతో పాటు పలు చెరువులకు కృష్ణాజలాలను సాధించి నింపానని ఆయన గుర్తుచేశారు. 2018లో నీటి సాధనకు చేసిన తన కృషిని పరిటాల కుటుంబం అడ్డుకున్న విషయం అందరికీ తెలుసన్నారు. తన నిధులతో చేసిన కాలువల అభివృద్ధి పనులకు నీరు-చెట్టు పథకం కింద అక్రమంగా బిల్లులు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. పరిటాల కుటుంబానికి కేతిరెడ్డి కుటుంబానికి సన్నిహిత సంబందాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పుడు దమ్ము ధైర్యం ఉంటే ధర్మవరం చెరువును నీటితో నింపితే తాను రాజకీయాలకు స్వస్తి చెబుతానని ఆయన ఘాటుగా సవాలు విసిరారు. అవినీతికి మారుపేరైన కేతిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమని, కాగా కేతిరెడ్డి స్వీయ అభివృద్ధిలో ఘనత సాధించారని విమర్శించారు. 2009లో ఒక సూట్‌కేస్‌తో ధర్మవరం వచ్చిన కేతిరెడ్డి రూ,3,400 కోట్లు అక్రమంగా సంపాదించారని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 622 ఎకరాల భూమిని కాజేశారని వాపోయారు. ఇంత ఆస్తి ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ ఆస్తులకు సంబందించిన రికార్డులను ఆర్‌టిఐ ద్వారా అడిగితే తమ వద్ద సంబందిత రికార్డులు లేవని రెవెన్యూ అధికారులు చెబుతున్నారని ఆయన తెలిపారు. పట్టాల పంపిణీలో కూడా అక్రమాలే చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎంఎల్ఎగా గెలిచిన వెంటనే ఎంఎల్ఎ కేతిరెడ్డి అక్రమ ఆస్తులపై సిట్‌తో విచారణ జరిపిస్తామని తెలిపారు. గుడ్‌మార్నింగ్ పేరుతో భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. గుడ్ మార్నింగ్ సందర్భంగా చేసిన అభివృద్ధి పనులను ఆర్‌టిఐ ద్వారా మున్సిపల్ అధికారులను అడిగామని, అయితే అలాంటి రికార్డులు తమవద్ద లేవని అధికారులు రాతపూర్వకంగా ఇచ్చారని ఆయన తెలిపారు. దీన్ని బట్టి గుడ్‌మార్నింగ్ ఉత్తుత్తిదేనని తెలుస్తోందన్నారు. అభివృద్ధి చేసిన తనను నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని, అవినీతికి పాల్పడిన కేతిరెడ్డిని కాదంటున్నారని ఆయన తెలిపారు. కేతిరెడ్డి ఆగడాలకు పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన విషయం ప్రజలకు తెలిసిన విషయమేనన్నారు. అడిగిన డబ్బు ఇవ్వనందుకు పలు కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయించి 9వేల మంది పిల్లలను ఇక్కట్లపాలు చేశారన్నారు. రేగాటిపల్లి, చింతలపల్లి సొసైటీల భూములను వైసిపి నాయకులకు

మిగతా 3 లో...

# ఉషశ్రీ వద్దు.. శంకరన్న ముద్దు

**- అందరివాడు శంకరన్న - ఉషాశ్రీ మొహంచూడలేదన్న వైసీపీ శ్రేణులు**
**- ఆమె కార్యకర్తల మనిషి కాదు డబ్బు మనిషి - పెనుకొండ, రొద్దం వైసీపీ నాయకులు**





మాట్లాడుతున్న నగర పంచాయితీ చైర్మన్ , మాట్లాడుతున్న రొద్దం వైఎస్ఆర్‌సిపి నాయకులు

**పెనుకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త**

ఉషాశ్రీ వద్దు శంకరన్న ముద్దు అని పెనుకొండ నగర పంచాయితీ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు వైఎస్ఆర్‌సిపి నాయకులు అన్నారు. పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ ఫైమంత్రి ఉషాశ్రీ చేసిన వ్యాఖ్యలకు పెనుకొండ వైఎస్ఆర్‌సిపి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం పెనుకొండ నగర పంచాయితీ కార్యాలయంలో చైర్మన్ ఉమర్ ఫరూక్, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుంచి పెనుకొండలో శంకర్‌నారాయణ అందరికీ అందుబాటులో ఉన్నారన్నారు. 2014 ఎన్నికల్లో కేవలం నెల రోజులు ముందు శంకర్‌నారాయణ అభ్యర్థిగా ప్రకటించిందని అప్పట్లో ఓటమి పాలైనప్పటికీ వైఎస ఆర్‌సిపి కార్యకర్తలు నాయకులు అండగా ఉన్నారన్నారు. 2019లో తెలుగుదేశం కంచుకోట బద్దలు కొట్టి వైఎస్ఆర్‌సిపి జెండాను ఎగరవేసిన ఏకైక నాయకుడు శంకర్‌నారాయణ అన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ స్థాయిలో సైతం అన్ని వర్గాలకు అందరివాడిగా ఉంటూ పెద్దన్నగా ఉన్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని కాదని ఉషాశ్రీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడం బాగోలేదన్నారు. ఆమె మంత్రిగా ఉండి పెనుకొండ మీద ప్రయాణిస్తూ నాయకులను, కార్యకర్తలను పలకరించిన పాపాన పోలేదు అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, కౌన్సిలర్లు భాస్కర్‌నాయక్, తయుబ్, సద్దాం, బాబు, శ్రీరాములు, మ ఆరుతి, గణేష్, కిష్టప్ప, రామాంజినేయులు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆమెకార్యకర్తల మనిషి కాదు డబ్బు మనిషి :**

పెనుకొండ రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో రొద్దం మండలం వైసీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ శంకర్‌నారాయణకే ఇవ్వాలని వేరేవాళ్లకు ఇస్తే పెనుకొండ తేదేపా వశమవుతుందన్నారు. కళ్యాణదుర్గం ప్రజలు ఉషాశ్రీని వద్దంటే, మా పెనుకొండకు ఎలాపంపిస్తారంటూ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పెద్దలు మరోసారి ఆలోచన చేసుకుని మరోసారి శంకరన్నకు అవకాశం ఇవ్వాలన్నారు. సర్పంచుల నుంచి మున్సిపాలిటీ వరకు అన్ని పదవులలో వైసీపీ గెలిచిందంటే ఆ ఘనత మా శంకరన్నదే అన్నారు. ఈ సారి శంకరన్నకు టికెట్ ఇవ్వండి అఖండ మెజార్టీతో గెలిపించి

మిగతా 3 లో...

04ATP28_04ATP28.qxd 28-12-2023 PM 11:23 Page 1



# ఉద్యోగ వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో పెరుగుతున్న నిరసనలు

## - సంఘీభావం తెలిపిన గోనుగుంట్ల సూర్యనారాయణ - రూ.50వేల వితరణ

ధర్మవరం టౌన్; డిసెంబర్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక విధానల వల్ల రాష్ట్రం ఆందోళానాంధ్ర ప్రదేశ్‌గా మారిందని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవ డంతో అన్ని వర్గాల ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు ఆందోళనబాట పట్టా రని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఆందోళనలు, నిరసనలు, సమ్మెలు చోటు చేసుకుంటున్నాయని ఆయన గుర్తుచే శారు. గురువారం పట్టణంలో మున్సిపల్ పారిశుద్య కార్మికులు, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, అంగనవాడి ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న నిరసన శిబిరాలకు వెళ్ళి వారికి సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు, ఉద్యోగులకు, కార్మికులకు ఎన్నెన్నో సాధ్యంకాని హామీలను గుప్పించారని, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని నెరవేర్చకపోవడంతో వారు ఆందోళ నలకు దిగారన్నారు. రాష్ట్రంలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదని, ప్రభుత్వ ఒపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. కనీసం ఒవటవ తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకుందని ఆయన విమర్శించారు. అన్ని వస్తువుల ధరలు పెద్దఎత్తున పెరిగాయని, వాటిని తట్టుకునేందుకు కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

పట్టణ పరిశుభ్రతతో పాటు ప్రజారోగ్యం కోసం పారి శు ద్య కార్మికులు పోరాటం చేస్తారని వారి సమస్యలను విధిగా పరిష్కరి ంచా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చేది తెలు గుదేశం ప్రభుత్వమేనని అప్పుడు కార్మికుల సమస్యలలో 75 శాతం పరిష్కరి స్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ సమ్మెకు మద్దతు తెలపడంతో పాటు రూ.50 వేలు ఆర్థికసాయం చేసిన గోనుగు ంట్లకు ధన్యవాదాలు తెలిపారు. కనీసం అధికారపార్టీ నాయకులు తమను పట్టించుకున్న పాపాన పోలేదని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రం కన్నా అంగనవాడీలకు ఎక్కువ జీతం ఇస్తామని జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని గోనుగుంట్ల గుర్తుచేశారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2017లో రూ. 6,500లు జీతం పెంచారని ఆయన గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన జగన్ కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. అంగనవాడి కార్యకర్తలకు పనిభారం పెంచిన జగన్ వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రికి కనికరం లేకపోవడం దురదృ ష్టకరమన్నారు. ఈ సందర్భ ంగా వారికి గోనుగుంట్ల లక్ష రూపాయలు సాయం చేశారు. తమకు మద్దతు పలికిన గోనుగుంట్లకు అంగనవాడీలు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట పెద్దసంఖ్యలో అను చర వర్గం పాల్గొంది.



పారిశుద్య కార్మికుల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ



అంగనవాడి కార్యకర్తల సమ్మెకు మద్దతు తెలియజేస్తున్న గోనుగుంట్ల

# మండలంలో పలు కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరికలు

## - మరో నాలుగు నెలల్లో రాప్తాడులో టిడిపి జెండా ఎగురుతుంది - నాలుగున్నరేళ్లలో తోపుదుర్తి కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందింది - సొంత పార్టీ నాయకులను కూడా ఎమ్మెల్యే సోదరులు ఇబ్బంది పెడుతున్నారు - అందుకే అంతా తెలుగుదేశం వైపు చూస్తున్నారు - టిడిపిలోకి వస్తున్న వారిని ఎమ్మెల్యే సోదరులు అడ్డుకుంటున్నారు - మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలంలో సుమారు 15 మంది నాయకులు తమ అనుచ రులతో గురువారం మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పరిటాల సునీత వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వాని ంచారు. పార్టీలోకి చేరిన వారిలో చెన్నే కొత్తపల్లి గ్రామం నుంచి గంగన శివారెడ్డి, గంగాధర్, లోకనాథ్‌రెడ్డి, శివయ్య, అశ్వర్థరెడ్డి, పల్లెన్నగారిపల్లి రగామం నుంచి రాఘవరెడ్డి, గాలి రాజారెడ్డి, గంగన నారాయణరెడ్డి, గంగన చంద్రశేఖర్‌రెడ్డి, తాతిరెడ్డి, గోపాల్‌రెడ్డి, హరియా న్‌చెరువు గ్రామం నుంచి గుడిబండ చంద్రాయుడు, వెంక టాం పల్లి రమణారెడ్డి, ఒంటికొండ అంకే భాస్కర్, చిన్నపేట కేశన్న తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ఏ పనిచేయాలన్నా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజక వర్గం ఎక్కడ అభివృద్ది కానీ తమకు ప్రాధాన్యత కానీ ఈ నాలుగున్నర ఏళ్లలో కనిపించలేదన్నారు. అందుకే తాము తెలుగుదేశం మీద నమ్మకంతో పార్టీలోకి వచ్చినట్లు వారు తెలిపారు. ఈ సమయంలో పరిటాల సునీత మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని, ఎవరైనా అభివృద్ధి చెందారంటే అది తోపుదుర్తి కుటుంబం మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రంగా విమర్శి ంచా రు. రాప్తాడు నియో జకవర్గంలో ఎమ్మెల్యే సోదరులతో విసిగి పోయి చాలా మంది వైసీపీ నాయకులు తెలుగుదేశంపార్టీ లోకి రావాలని అనుకుంటున్నారన్నారు. కానీ ఎమ్మెల్యే సోదరులు వారిని బెదిరిం పులకు గురి చేస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంతో విసిగిపోయి తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్న వారికి పరి టాల కుటుంబం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని ఎవరూ ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యల్.నారాయణ చౌదరి, మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, దండు ఓబులేసు, పులేటిపల్లి రామకృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత



పార్టీ కండువా వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న పరిటాల సునీత

# ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రతిపక్షాలు వస్తున్నాయి..నమ్మకండి

## - పలు గ్రామాల్లో పర్యటించిన ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలలో మాయమాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రతిపక్షాలు వస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వుండి మరో సారి వైకాపాను అధికారంలోకి తీసుకురావాలని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని సంగాల, విశ్వనాథపురం, వరదాపురం, చిన్నేకుం టపల్లి, ఓబుళాపురం, కోడేకండ్ల రామాపురం గ్రామాలలో ఇంటింటా ప్ర చారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమప థకాలను, ప్రజలకు అందిన అభివృద్దిని వివరించారు. ప్రతిపక్షాలు సంక్షేమ పాలనకు అడ్డ తగులుతూ ప్రజలు అభివృద్ధిలోకి రావడం ఓర్చుకోలేకపోతున్నాయనారు. అన్ని వర్గాలను అబివృద్ధి పథంలోకి తీసుకురావడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎనలేని కృషిచేస్తున్నారని, మరోసారి ముఖ్యమంత్రితో పాటు ఎంఎల్ఏగా తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ పర్యటనలో ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంఎల్ఏ వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఓబుళాపురం పంచాయితీలో రూ. 4.58కో ట్ల తో చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాలకు వచ్చిన ఎంఎల్ఏకు నాయకులు, కార్యకర్తలు ఘణస్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధ, వైస్ ఎంపిపి బెంగళరెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాం భూపా ల్‌రెడ్డిచ మాజీ మండల కన్వీనర్ బయపరెడ్డి, సర్పంచులు, ఎంపిటి సిలు, అధికారులు పాల్గొన్నారు.



గ్రామాలలో పర్యటిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి

# పునుకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉషాశ్రీ చరణ్ వద్దు

## - శంకరన్నకు టికుట్ ఇస్తే భారి మెజార్టీతో గెలిపిస్తాం - ఎమ్మెల్యే అభ్యర్థిని మారిస్తే ఓటమి ఖాయం - శంకరన్నకు టికెట్ కేటాయించకుంటే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తాం - అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన వైసిపి నాయకులు

గోరంట్ల,డిసెంబర్ 28,ప్రభాతవార్త: 2024 సార్వత్రిక ఎన్నికల్లో పునుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణను కాదని ఉషాశ్రీ చరణ్‌కు టికెట్ ఇస్తే గోరంట్ల మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అందరూ ముకుమ్మడిగా రాజీనామాలు చేస్తామ ని హెచ్చరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ శంకర నారాయణకు లేదంటూ పలు ఛానల్లతో పాటు సెషియల్ మాడియాలో వైరల్ కావడంతో గురువారం స్థానికి వైసిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టి నాయకులు,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పునుకొండ ఎమ్మెల్యే టికెట్ మాలగుండ్లను విస్మరించి ఉషాశ్రీ చరణ్‌కు కేటాయిస్తే తాము అందరం ముకుంమ్మడిగా రాజీనామాలు చేస్తామని వారు వైసిపి పార్టీ ఆధినాయకత్వాన్ని హెచ్చరించారు.ఇన్ని రోజులు ఎంతో కష్టపడి పునుకొండ కోటను శంకరన్న నిర్మిస్తే వాటిని పునాధులతో సహా కూల్చేస్తారా అంటూ వైకాపా శ్రేణులు అవేధన వ్యక్తం చేశారు.పార్టీ అధినాయకత్వం మరోసారి అలోచించి శంకర నారాయణకు పెనుకొండ టికెట్ ఇవ్వాలని వారు వేడుకున్నా రు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంక ర్‌రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపిపి ప్రమీలా మూర్తి, మాజీ ఏపి ఎన్జీఓ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, సచి వాలయ మండల కన్వీనర్ నరసింహారెడ్డి (సమర), మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్,జడ్పి కో అప్షన్ మెంబర్ డాక్టర్ భాషా,మండల కన్వీనర్ లక్ష్మీన రసప్ప,పట్టణ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, సర్పంచ్‌లు అశ్వర్థరెడ్డి, నరిసిరెడ్డి, ప్రభాకర్‌స్వామి, వినోద్‌కుమార్, రామాంజ నేయులు, రాజేంద్ర ప్రసాద్ స్వామి,చిట్టా తులసి కుమార్,వడ్డే రామకృష్ణ, ముసలిరెడ్డి, వీరనారాయణరెడ్డి,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

# సంక్షేమ ఫలాల పంపిణీ పండుగలా జరగాలి

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:

రానున్న 2024 నూతన సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు లబ్దిదారులకు పండుగ వాతావరణంలో పంపిణీ చేసేం దుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివిధ శాఖల అధికారులకు సూచించారు. గురువారం స్థాని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా 2024 జనవరి నెలలో అమలు చేయనున్న నాలుగు ప్రధాన కార్యక్రమాల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంబంధిత అధికారులకు దిశా నిర్దేశ్యం చేశారు. వచ్చేయేడాది జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేయనున్న కార్యక్రమాలకు సంబంధించి ప్రజల్లో అవగా హన పెంచేలా ప్రచారం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయాల నుండి జిల్లా స్థాయి వరకు పండుగవాతావరణంలో నిర్వహించాలన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, పథకాలకు సంబంధించి షెడ్యూల్ రూపొంది ంచుకొని ముందుకు వెళ్ళాలని, ఆయానియోజకవర్గాల ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం ప్రజా ప్రతి నిధులు, ప్రజల తోపెద్ద ఎత్తున ఒక ఉత్సవంలా నిర్వహించాలన్నారు. జనవరి1వ తేది నుండి 8వ తేది వరకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక, జనవరి 23న వైఎస్ఆర్ ఆసరా, ఫిబ్రవరి 5న వైఎస్ఆర్ చేయూత, ఫిబ్రవరి 5 నుండి 14వ తేది వరకు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలను అధికారులు సీరియస్‌గా తీసుకొని ముంద స్తుగా ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఆయా పథకాల ప్రయోజనంతో పాటు ముఖ్యమంత్రి లేఖ, వీడియో సందేశం, తదుపరి లబ్ధిదారుల అభిప్రా యాలు తెలుసుకునేలా కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళుతున్నట్లు తెలియజేశారు. ఫిబ్రవరి 16న వాలంటీర్లకు సన్మానం, సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలతో వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

# కంది పంటపై తీవ్ర ప్రభావం చూపిన వర్షాభావం..!

## - ఎకరాకు రూ.20వేల పెట్టుబడి పెడితే అర క్వింటాల్ దిగుబడి కూడా లేదాయె
## - పెట్టుబడులు కూడా తిరిగిరాక నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

ఉరవకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఖరీఫ్ పంట కాలంలో రైతులు సాగు చేసిన కంది పంట దిగుబడిపై వర్షా భావ పరిస్థితులు తీవ్ర ప్రభావం చూపాయి. ఎకరాకు 20వేల రూపాయల వరకు పెట్టుబడి పెడితే కనీసం అర క్వింటాల్ దిగుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంది పంట కోతలు జరుగుతుండగా ఐదు నెలల నుండి 6 నెలల వరకు పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే వర్షాభావ పరిస్థితులు తమకు నష్టాలు మిగిల్చాయని వాపోతున్నారు.

**వివరాల్లోకి వెళితే...** ఉరవకొండ వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో దాదాపు 40వేల ఎకరాల్లో కంది పంట సాగుకాగా ఉరవకొండ మండలంలో 11వేల ఎకరాలు, వజ్రకరూరు మండలంలో 14వేల ఎకరాలు, విడపనకల్లు మండలంలో 8వేల ఎకరాలు, గుంతకల్లు మండలంలో 6వేల ఎకరాల్లో సాగైంది. గత వారం 10 రోజుల నుండి పంట కో తలు ప్రారంభమయ్యాయి. ఎకరాకు కనీసం అర క్వింటాల్ దిగుబడి కూడా రాకపోవడంతో గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితులను చూడలేదని ఈసారి దిగుబడి గణనీయంగా తగ్గిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పూత, కాయ ఏర్పడే దశలు సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో వర్షాలు కురవకపోవడంతోనే దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపిందని అంటున్నారు. సరైన సమయంలో వర్షాలు కురిసి ఉంటే ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని చెబుతున్నారు. ఆరుగాలం శ్రమకు పెట్టుబడులు కూడా తిరిగిరాలేదని వాపోతున్నారు. ఈ ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన ప్రధాన పంట వేరుశెనగ, కంది పంటలు తమను నష్టాలపాలు చేశాయని రైతులు అంటున్నారు.

**నాలుగున్న ఎకరాలకు రెండు క్వింటాళ్ళ దిగుబడి కూడా లేదు :** తాను నాలుగున్నర ఎకరాల్లో కంది పంటను సాగు చేశానని అయితే వర్షాభావ పరిస్థితుల కారణంగా రెండు క్వింటాళ్ళ దిగుబడి కూడా రాలేదని పట్టణానికి చెందిన చేజాల శివయ్య అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడి, కోతలకే ఎకరాకు 20వేల రూపాయల వరకు ఖర్చు అయిందని వాపోయారు. ఖరీఫ్ పంట కాలం తమను కష్ట నష్టాలపాలు చేసిందన్నారు



వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబెట్టిన కందులు



కందిపంటను నూర్పిడి చేయిస్తున్న దృశ్యం



వర్షాభావంతో పంట దిగుబడి గణనీయంగా తగ్గిందని చూపుతున్న రైతు చేజాల శివయ్య

# కదిరి అధికార పార్టీలో ఆగ్రహజ్వాలలు

మొదటిపేజి తరువాయి... భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించి వెళ్లారు.

**తనకల్లు, తలుపుల మండలాల్లో.. వైకాపా శ్రేణులు ఫైర్ :** వరుసగా రెండుసార్లు వైకాపా అభ్యర్థులు కదిరిలో గెలిచారని, మరోసారి గెలిచే అవకాశం ఉన్నప్పటికీ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంతో ఓడిపోయే పరిస్థితులు ఉన్నాయని వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఎమ్మెల్యే సిద్దారెడ్డికే మ రోసారి అవకాశ ం కల్పించాలని తనలక్లు, తలుపుల మండలాలకు చెందిన వైకాపా శ్రేణులు తెలిపారు. రెండు మండలాల్లో కొంత మంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రాజీనామా చేశారు.

**గాండ్లపెంట, నంబులపూలకుంటలలో అధిష్టాన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు :** పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం పట్ల గాండ్లపెంట, నంబుల పూలకుంట మండలాల్లోని వైకాపా శ్రేణులు పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. స్వార్థం కోసం రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వ్యక్తికి టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఈ రెండు మండలాల్లో కూడా పార్టీ అధిష్టానం నిర్ణయం వ్యతిరేకిస్తూ తమ పదవులకు రాజీనామా చేశారు. ఎమ్మెల్యేసిద్దారెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

**పట్టణంలో భారీ ర్యాలీ :** ఎమ్మెల్యే సిద్దారెడ్డికే మరోసారి టికెట్ కేటాయించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు పట్టణంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. సిద్దారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పార్టీ తీసుకునే నిర్ణయం పట్ల వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్వలాభం కోసం ఏ మాత్రం పార్టీకి కష్టపడని వ్యక్తికి టికెట్టు ఎలా కేటాయిస్తారని ధ్వజమెత్తారు. ఒకానొక దశలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

**ముఖ్యమంత్రి నిర్ణయాన్ని శిరసా వహిస్తాం.. :** ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకునే ఏ నిర్ణయానికైనా శిరసా వహిస్తామని పార్టీ శ్రేణులు ఓపిగ్గా ఉండాలని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో రెండుసార్లు వైకాపా అభ్యర్థులే గెలిచారని, హ్యాట్రిక్ కొట్టే అవకాశం ఉందన్నారు. పార్టీ నిర్ణయం ఇంకా ప్రకటించలేదని ఎవరూ ఆవేశ పడవద్దని తెలిపారు. పెద్దలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించుకుందామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# సిఎం సమీక్షలో పాల్గొన్న దీపిక

హిందూపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా తదితర పథకాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష వీడియో కాన్ఫరెన్స్‌లో హిందూ పురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఇతర ప్రజాప్రతి నిధులతో పాటు దీపిక పాల్గొన్నారు.



సమీక్షలో దీపిక

# నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

పెనుకొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త

గ్రామీణ పట్టణ ప్రాంతాలలో క్రీడాకారులు నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ టీంలకు సంబంధించిన క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. అనంతరం వాలీబాల్ జట్టుకు జిల్లా కలెక్టర్ మరో జట్టుకు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భవరత్‌ప్రాతినిధ్యం వహించారు.ఉత్సాహభరితంగా క్రీడాకారులను ఉత్తేజ పరుస్తూ జిల్లా కలెక్టర్ వాలీబాల్ ఆటను ఆడారు. అనంతరం వాలీ బాల్ క్రీడను వీక్షించారు. అంతకు ముందు క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీడల్లో బాగా రాణించాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ యువ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యంతో ప్రతిభకు పట్టం కట్టే విధంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని తెలిపారు. ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. 47 రోజులపాటు గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పోటీలో నిర్వహించడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు. 15 ఏళ్ల పైబడిన అన్ని వయస్సు కలిగిన వారందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న వచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ద్వారా గ్రామస్థాయి నుంచి ఆరోగ్య కరమైన జీవన శైలిని ప్రోత్సహించడం కోసం, క్రీడాకా రులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పోటీపడేలా తీర్చి దిద్దడం కోసం ఆడదాం ఆంధ్ర అన్నారు. అందరి ఆటగా ప్రవేశ పెట్టి క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధజకారి ఉదయ భాస్కర్, ఎంపిడిఓ శివ శంకరప్ప, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్



వాలీబాల్ ఆడుతున్న కలెక్టర్

# ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ అభ్యర్థులు వీరే..?

మొదటిపేజి తరువాయి... వర్గం మార్పు స్థానాల్లో అభ్యర్థులు ఎంపిక పూర్తి అయింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొన్ని రోజులుగా వడపోత కార్యక్రమం చేపట్టారు.చివరగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు సర్వే నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. త్వరలో అధజకారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు వైసీపీ అధిష్టాన వర్గం టికెట్ల ఎంపికలో తీసుకున్న తుది నిర్ణయాలు ఇలా ఉన్నాయి. కదిరిలో ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డికి, మడకశిరలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి, పెనుకొండలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు వచ్చే ఎన్నికల్లో వివిధ కారణాల వల్ల వై సీపీ టికెట్లు ఇవ్వలేకపోతున్నామని తేల్చి చెప్పినట్లు సమాచారం. అదే విధంగా కళ్యాణదుర్గం స్థానంలో మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు, రాయదుర్గం స్థానంలో రాష్ట్రప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి వివిధ సామాజిక సమీకరణలో భాగంగా వచ్చే ఎన్నికల్లో వైసీపీ టికెట్లు ఇవ్వలేకపోతున్నామని పార్టీ అ ధిష్టానం స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. కదిరి అసెంబ్లీ స్థానంలో ముస్లిం మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని ప్రముఖ వ్యాపార వేత్త మగ్బుల్‌కి వైసీపీ టికెట్ ఖరారు చేసినట్లు సమాచారం. మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి బరిలో దిగాలని, వెంటనే నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యత తీసుకోవాలని కూడా పార్టీ ముఖ్యులు ఆదేశించారు. ఆ మేరకు గురువారం అనంతపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి పోటీ చేస్తానని ఉషాశ్రీ చరణ్ ప్రకటించడం గమనించదగ్గ విషయం. ఇదే సమయంలో రాయదుర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని బరిలో దింపాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. రాయదుర్గం స్థానంలో వైసీపీ అభ్యర్థి గెలుపు బాధ్యతలను కాపు రామచంద్రారెడ్డి అప్పగించి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి గుర్తింపు ఇస్తామని పార్టీ ముఖ్యులు చెప్పినట్లు సమాచారం. మెట్టు గెలుపుకు గట్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్‌కాపుకు పార్టీ ముఖ్యులు చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా దీపికను పార్టీ నియమించారు. హిందూపురం సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ అభ్యర్థిగా దీపికా పోటీ చేయడం దాదాపు ఖరారు అయినట్లే. మడకశిర స్థానంలో ఇద్దరు ముగ్గురు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ వైసీపీ తరుపున ఒక పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బరిలో దింపాలని పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గతంలో మడకశిర ప్రాంతంలో పని చేసినప్పుడు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొన్నారు. ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాలో మిగిలిన స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే వైసీపీ టికెట్ ఇవ్వనున్నట్లు తెలియవచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలో అనంతపురం అర్బన్‌లో అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి, శింగనమలలో జొన్నలగడ్డ పద్మావతి, గుంతకల్లులో వై.వెంకటరామిరెడ్డి లేదా ఆయన కూతురు నైరుతారెడ్డి, రాప్తాడులో తోపుదుర్తిప్రకాస్‌రెడ్డి, ధర్మవరంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలకు వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని, వైసీపీ అధిష్టాన వర్గము నిర్ణం తీసుకున్నట్లు ఆ మేరకు వేరువేరుగా పార్టీ ముఖ్యులు చెప్పినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ఆయన నియోజకవర్గాల్లో అందరినీ కలుపుకొని వెళ్లాలని కూడా సూచనలు చేసినట్లు తెలిసింది. అందులో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న కొన్ని స్థానాల్లో టికెట్ ఆశించే కొందరు నాయకులకు వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేమని, ఇప్పటికే పార్టీ మీ సేవలు గుర్తించి వివిధ కార్పోరేషన్లకు చైర్మన్లు చేశామని, భవిష్యత్తులో కూడా తగిన గుర్తింపు ఉంటుందని, అభ్యర్థుల గెలుపు కోసం ఇంకా గట్టిగా పని చేయాలని వారికి ఆదేశించినట్లు సమాచారం. ఏదేమైనా వివిధ నియోజకవర్గాలకు వైసీపీ అభ్యర్థుల ఎంపిక దాదాపు ఖరారు అయినట్లు చెప్పొచ్చు. అధికారికంగా ప్రకటించడమే తరువాయి అని పార్టీ ముఖ్యులు చెబుతున్నారు. మార్పులు చేసిన 4, 5 శాసనసభ స్థానాలకు సంబంధించిన రెండు, మూడు రోజుల్లో పార్టీ అధిష్టానం వర్గం అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

# పశువైద్య భవనాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

బెలుగుప్ప, డిసెంబర్ 28 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో 30 లక్షలు ఎంపి నిధులతో నిర్మించిన పశువైద్య ఆసుపత్రిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపి తలారి రం గయ్య, వైఎస్ఆర్‌సిపి కార్యదర్శి తిప్పేస్వామి, పశుసంవర్ధకశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని వ్యవసాయ అనుబంధ రంగాలలో అభివృద్దికి అందిస్తున్న సేవలను దేశ చరిత్రలో ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రతి 1000 మూగ జీవుల వైద్య సేవలకు ఒక వెటర్నరీ అసిస్టెంట్‌ను నియ మించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మనుషులవలే త్వరలోనే వెటర్నరీ అంబులెన్స్‌ను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మూగ జీవులకు కష్టం వస్తే మండలం, నియోజ కవర్గ ఆసుప త్రులకు తరలించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఊరిలోనే వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి, రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా పటిష్ట ప్రణాళికలు రూపొందిచాలన్నారు, మాజీ ఎమ్మె ల్యే విశ్వను, ఎంపి తలారి రంగయ్యను రైతులు, అధికారులు కలిసి రైతులు కామధే నువును అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాలీ బాయి, ఎంపిటిసి ఈశ్వర్, పశు సంవర్ధకశాఖ జెడి సుబ్రహ్మణ్యం, ఏడిలు వెంకటేష్, శ్రీనివాస గుప్తా, సహాయ జెడి రత్నకు మార్, ఎస్ఇ చంద్రశేఖర్, జెఇ సుధాకర్, మండల సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, జడ్పిటిసి మమ త త్రిలోక్‌నాథ్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ మచ్చన్న, నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, పాతన్న, గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపిటిసిలు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పశువైద్య భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



మాజీ ఎమ్మెల్యే విశ్వను, ఎంపిని సన్మానిస్తున్న రైతులు

